ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
బుధవారం 2-4-2025 పేజీలు : 12



# కారు ఢీకొని యువకుడు మృతి



పేట్, బషీరాబాద్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర)బీ ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుచిత్ర మహేంద్ర షోరూం దగ్గరలో చోటుచేసుకుంది. సురేందర్ రెడ్డి ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం తపన్ కుమార్ బెహరా వయస్సు (25)సం, లు, అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం %ం.08.ఎదీ%.9004 పై వెళ్తుండగా వెనుక వైపు నుండి ఓ గుర్తు తెలియని కార్ ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న తపన్ కుమార్ బెహరా గాలిలోకి ఎగిరి రోడ్డు మధ్యలో ఉన్న భారికేడ్స్ పై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# బెట్టింగ్ పై ఉక్కు పాదం

- బెట్టింగ్ యాప్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఇద్దరి పై బెట్టింగ్ కేసు నమోదు.
- బెట్టింగ్, గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.
- బెట్టింగ్ నిర్వహించిన, పాల్పడిన, బెట్టింగ్ యాప్స్ తో ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు.
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, (విజన్ ఆంధ్ర) యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపీఎల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలిపారు.



5 లో...

## సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



బోథ్ నియోజక వర్గ ప్రతినిధి, ఏప్రిల్ 01, (విజన్ ఆంధ్ర). ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలో గల షాపు నం. 5 లో నిర్వహించిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. అనంతరం మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మహిళల వెలి ముద్ర తీసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులకు లక్ష రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

శివంపేట ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర) : శివంపేట మండల కేంద్రంలోని కట్టెల నాగమణి అనారోగ్యం బాగాలేక నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మరియు శివంపేట తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త సాకారంతో ఆమె చేతుల మీదుగా ప్రభుత్వం నుంచి వచ్చిన లక్ష రూపాయల విలువ చేసి ఎల్ఓసి ఆ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ కట్టెల చంద్రం కట్టెల శంకు కట్టెల లావణ్య కట్టెల శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పటినుండి రేషన్ బియ్యం మాఫియా బంద్



- రేషన్ డీలర్ల ముందు మహిళల సందడి.
- సన్న బియ్యం పంపిణీతో ప్రజలకు మేలు
- ఒక్కొక్కరికి 6 కిలోలు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- దామోదర్ రెడ్డి ప్రజలకు ఎలాగా అందుబాటులో ఉన్నారో మేము కూడా అలాగే ఉంటాం
- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

11 లో

## ఎదవారి కళ్ళలో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- నర్సింగపూర్ లో ఉచిత సన్నం పంపిణి ప్రారంభం

12 లో

వేములవాడ ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) పేదవారి కళ్ళలో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు..



## జలాభిషేకాలు,హెూమాలతో పవిత్ర బ్రహ్మోత్సవాలు





- ప్రత్యేక పూజల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి,ఏప్రిల్ 1(విజన్ ఆంధ్ర): సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ తల్లి పవిత్ర బ్రహ్మోత్సవాలలో భాగంగా జలాభిషేకాలు ప్రత్యేక హెూమాలతో పవిత్ర ఉత్సవాలు గురువారం మంగళవారం రెండవ రోజు కొనసాగాయి.

# శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్నబియ్యం తినాలి



యాదాద్రి ఏప్రిల్ 01 వలిగొండ (విజన్ ఆంధ్ర) శ్రీమంతులు తినే సన్న బియ్యం ఇకపై పేదలు కూడా తినాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోని అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అయిటిపాముల రవీంద్ర అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టిందని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు ఈ పథకం అమల్లో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా పేద కుటుంబాలకు భారం తగ్గుతుందని తెలిపారు రేషన్ కార్డులు పంపిణీ చేపట్టి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తూ మని పేర్కొన్నారు ఉగాది పండుగ రోజు ఈ పథకం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు పేదలకు కడుపునిండా అన్నం పెట్టిందుకే ఈ సన్న బియ్యం పథకం అమలు చేశారని ఆయన స్పష్టం చేశారు

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే



కారేపల్లి,ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామంలో వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో పేర్కొన్నట్లుగా రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. త్వరలోనే నూతన రేషన్ కార్డులు సైతం మంజూరు చేసి వారికి సైతం సన్న బియ్యం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎం.సంపత్ కుమార్,మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం

పాలకవీడు ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : సన్న బియ్యం పథకం ప్రారంభం సందర్భంగా జాన్ పహాడ్ దర్గా గ్రామపంచాయతీ కల్మెట్ తండాలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి మధు నాయక్ ఆధ్వర్యంలో నీటిపారుదల పౌరసరఫర శాఖలా మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా మధు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ప్రజల హృదయాల్లో నిలిచిపోయే సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని దీనివల్ల బడుగు బలహీన గిరిజన మైనార్టీ పేద ప్రజలకు మూడు పూటల కడుపు నింపే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిందని త్వరలో 10 లక్షల మందికి రేషన్ కార్డులు అర్హులైన వారికి గృహాలు ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారని దీనివల్ల పేదల అందరికీ న్యాయం జరుగుతుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు సన్న బియ్యం పథకాన్ని సహకరించిన వారందరికీ అదేవిధంగా పౌరసరపాల సరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి

- పేదవాడి ఆకలి తీర్చే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు భూక్య శోభన్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య నాగరాజు నాయకులు రాము గ్రామ పెద్దలు మహిళలు ఇతరులు పాల్గొన్నారు

# మంగాపురంతండగ్రామంలోసన్న బియ్యంపంపిణీ చేసినినదయాకర్ రెడ్డి

నేలకొండపల్లి1)విజన్ ఆంధ్ర) ప్రతినిధి : నేలకొండపల్లి మండల పరిధిలోని మంగాపురం తండ గ్రామంలో బుధవారం ఉచితసన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఎ దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలుఆకలితో ఘస్తూలుండకుండ ప్రతి ఒక్కరూ కడుపునిండా అన్నం తినాలనే దేశం తోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని. ఆయన చెప్పారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వంసంచలనాత్మక నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. పేదవాడికి బియ్యం ఫ్రీగా ఇచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అందుకే నేలకొండపల్లి మండలంలో ని అన్ని గ్రామాలలో ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఈరోజు ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. రమేష్



నేలకొండపల్లి మాజీ ఎంపీటీసీ నెంబర్ బొడ్డు బొందయ్య. నెల్లూరు భద్రయ్య కుక్కల హనుమంతరావు నేలకొండపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న. పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడుజెర్రి పోతుల సత్యనారాయణ. మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాడాలి గోవిందరావు. మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య. మండల తహసీల్దార్. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జైభీమ్, జై సామ్విధన్ మండల ఇంచార్జ్ గా 'కొలిపాక'

స్టేషన్ ఘన్ పూర్, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కొలిపాక సతీష్ ని ఏఐసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జై బాపు, జైభీమ్, జై సామ్విధన్ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమ్ దేవరపల్లి మండల ఇంచార్జ్ గా నియమించారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఏఐసీసీ నాయకులు చల్లా వంశీ చందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిలకు కొలిపాక సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.



# సిపిఎం నాయకుల ముందస్తు అరెస్ట్

- అక్రమ అరెస్టులు నిర్బంధాలు అణిచివేతలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్

పాలకవీడు ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకాలు నిలిపివేయాలని యూనివర్సిటీ ముందు సిపిఎం పార్టీ మంగళవారం ధర్నాకు వెళ్లకుండా సిపిఎం నాయకులను కార్యకర్తలను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ తీవ్రంగా ఖండించారు పాలకవర్గం అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో ప్రజా ఉ ద్యమాలను అణిచివేయాలని చూస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పుట్టగతులు ఉ ండవని ఆయన హెచ్చరించారు

పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములను అమ్మిన సందర్భంలో వ్యతిరేకించిన కాంగ్రెస్ ఈనాడు అధికారంలోకి వచ్చి యూనివర్సిటీ భూములను ఎలా అమ్ముతుందని ఆయన ప్రశ్నించారు రేవంత్ కోతలు కోయడం తప్ప చేతలు లేవని ఆయన ఎద్దేవా చేశారు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి నేటికీ 15 మాసాలు అవుతున్న వాటి ఊసే లేదని మాయమాటలతో గారడీలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆయన విమర్శించారు ఈ రాష్ట్రంలో ఏడవ గ్యారంటీగా భావ ప్రకటన స్వేచ్ఛ



నిరసనలు ధర్నాలకు స్వేచ్ఛ ఉంటుందని చెప్పి ఇప్పుడు నువ్వు చేస్తున్నది ఏమిటని ఆయన ప్రశ్నించారు ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అమలుకై పోరాడుతున్న సిపిఎం పార్టీని అరెస్టులతో అక్రమ నిర్బంధాలతో అణిచివేతలతో ఆపలేరని ఆయన హెచ్చరించారు ప్రతి విషయంలో గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పించుకోవడం కోసం ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు గతంలో రాష్ట్రం అప్పుల పాలైందని రేవంత్కు తెలియదా అని ఆయన అన్నారు అన్నీ తెలిసి కూడా అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండా డొంక తిరుగు మాటలు చెబుతున్నారని ఆయన అన్నారు పాలనా విధానంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమీ తేడా లేదని ఇప్పటికైనా తీరు మార్చుకొని ప్రభుత్వ భూములను కార్పోరేట్ శక్తులకు అమ్మకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ తో పాటు సిపిఎం మండల నాయకులు పగడాల మట్టేష్, మట్టయ్య, పాదిలి సైదులు, ఒంటెపాక చంద్రయ్యలను, అరెస్టు చేశారు



## గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

గద్వాల ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు మంగళవారం గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక%శీ%గా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్ లను, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో సిబ్బంది గౌరవంగా మెలగాలని, వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్సై కి సూచించారు. నిత్యం ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించాలని అన్నారు. సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీ బీట్ సిబ్బందిని పెంచి పట్టణంలో ఎలాంటి నేరాలు జరగకుండా నిఘా పెంచాలని, పగలు వేళల్లో తిరిగే బ్లూ కోల్ట్స్ సిబ్బంది అలర్ట్ గా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆయా కేసులలో పట్టుబడ్డ వాహనాలు కోర్టు అనుమతి తీసుకొని డిస్పోజల్ చెయ్యాలని ఎస్సై కళ్యాణ్ కుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై మోగిలయ్య, సిఐ టి. శ్రీను ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

యాదాద్రి ఏప్రిల్ 01 వలిగొండ (విజన్ ఆంధ్ర) ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంల ఉపయోగపడుతున్నాదని కాంగ్రెస్ పార్టీ వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య అన్నారు.పట్టణ కేంద్రానికి చెందిన మహేశ్వరం శైలజకు 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కావడంతో మంగళవారం మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధితురాలికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆపద్బాంధవుడుగా ఆదుకునే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ నుండి పేద ప్రజలకు అందే ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారులకు అందించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తిని సహదేవ్ గౌడ్ అయిటిపాముల రవీంద్ర వెల్వర్తి గ్రామశాఖ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి బత్తిని సత్యనారాయణ గౌడ్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ సయ్యద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య ఎమ్మె లింగస్వామి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ కుమార్ బుగ్గ ఉదయ్ పల్లెర్ల రాజు మైసోల్ల యాదయ్య దంద మల్లికార్జున్ ఎండి సందాని ఎమ్మె మల్లేష్ జూకంటి ముత్యాలు తదితరులు ఉన్నారు.



## పేదలు తృప్తిగా అన్నం తినడానికే సన్న బియ్యం పంపిణీ.వాకిటి పద్మా అనంతరెడ్డి

యాదాద్రి ఏప్రిల్ 01 వలిగొండ (విజన్ ఆంధ్ర) పేదలు తృప్తిగా అన్నం తినడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని వలిగొండ మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉండి రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామని ప్రకటనలకే పరిమితమైతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలలోనే ఆచరణలో చేసి చూపిస్తోందని పేర్కొన్నారు ప్రస్తుతం దొడ్డిబియ్యం స్థానంలో ఏప్రిల్ ఒకటో తారీకు నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతుందని ఎంత భారం అయినా ప్రజల కోసమే ఈ ప్రజా ప్రభుత్వం అని తెలిపారు సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో అందించడం కాంగ్రెస్ వల్లే సాధ్యమవుతుందన్నారు శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలని ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష అదే ఇందిరమ్మ రాజ్యం అన్నారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా హుజూర్ నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించారని ఇప్పటివరకు రేషన్ షాపుల్లో పంపిణీ



చేస్తున్న దొడ్డు బియ్యాన్ని లబ్ధిదారులు తినకుండా అమ్మడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు సన్న బియ్యం పంపించే రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుండడంతో రైతులు పండించేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డికి వలిగొండ మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

## విద్యార్థుల మీద పోలీస్ నిర్బంధాన్ని ఆపాలి......సిపిఎం...

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్0(విజన్ ఆంధ్ర)బీ హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, విద్యార్థి సంఘం నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని ఆపాలి. విద్యార్థి నాయకుల అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేసారు.విద్యార్థి సంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయాలని,400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు.మంగళవారం హెచ్.సి.యు భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా హాలియా లో సిపిఎం నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొండేటి శ్రీను మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకుని అమ్మకానికి పెట్టింది.విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని,యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారు.ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడం మొదలుపెట్టారు.ఇది సరైందికాదని



ప్రశ్నించిన విద్యార్థులను 60 మందిని అమ్మాయిలతో సహా అరెస్టు చేసి రాత్రి 10 గంటల వరకు మాదాపూర్, రాయ్‌దుర్గ్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారు.పోలీసుల దాడిలో ఒక విద్యార్థి తల పగిలింది.అమ్మాయిల బట్టలు చింపారు.రక్తాలు కారే విధంగా గీరారు. పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేసారు.ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికం,ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నారు.400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించి తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రేషన్ కార్డులో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

గద్వాల ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) ఐజ పట్టణ కేంద్రంలో బిజెపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా లభించే సన్న బియ్యం ?10,000 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సరఫరా చేస్తున్నవని తెలిపారు. రైతుల వద్ద నుండి సేకరించే బియ్యానికి, బియ్యం సంచులకి, సంచులను కుట్టే తాడుకి, రవాణాకి, కూలీలకీ కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీ తో సహా కేంద్రమే భరిస్తుంది. పేదలకు ఇచ్చే సన్నబియ్యానికి అయ్యే ఖర్చులో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 10 మాత్రమే చెల్లిస్తుంది, మిగితా ?40 కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని దాచి ప్రజలను తప్పు దారి



పట్టిస్తున్నారు. అందుకే రేషన్ కార్డులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి, అభ్యర్థి శివా రెడ్డి, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నరసింహులు, రాజశేఖర్, వెంకటేష్, బెల్లం నర్సింలు తదితరులు ఉన్నారు.

విజన్ ఆంధ్ర
బుధవారం 2-4-2025

# ప్రభుత్వం అందిస్తున్నసన్న బియ్యాన్ని అమ్ముకోకుండ కడుపునిండా తినండి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా పేద ప్రజలకు అందజేస్తున్న సన్నబియ్యాన్ని అమ్ముకోకుండా కడుపునిండా తినాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు చెప్పారు. బుధవారం నేలకొండపల్లి మండల పరిధిలోని కొత్త కొత్తూరు గ్రామంలోని రేషన్ షాపులో సన్న బియ్యాన్ని ఆయన పేదలకు పంపిణీ చేశారు. ఈ బియ్యాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని గతంలో మాదిరిగా దుర్వినియోగం చేయవద్దని పేద ప్రజలకు ఆయన సూచించారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ప్రభుత్వం ప్రవేశపెట్టిందని సీతారాములు చెప్పారు ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరువు స్వర్ణ. కొత్త కొత్తూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ. వార్డ్ మెంబెర్ బొల్లాగాని వెంకటరామారావు.రావేళ్ళ కోటేశ్వరరావు.నీలం చంద్రాలు. చావావెంకటేశ్వరవు. మాలోత్ అయ్యోద్య రామయ్య.వల్లాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తాం

## గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను



గద్వాల ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) : గతంలో ఎప్పుడో జరిగినా వివాదాలు పరిష్కరించబడి ప్రశాంతంగా ఉన్నప్పటికీ వాటికి సంబంధించిన వీడియోస్ ను మరల సోషియల్ మీడియాలో పోస్ట్ చేసి తప్పుడూ కథనాలను ప్రచురించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గద్వాల్ సిఐ టి శ్రీను హెచ్చరించారు. గతంలో అనగా సుమారు 3 సంవత్సరాల క్రితం కెటి దొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామం లో డా. బి. అర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో గ్రామంలో వివాదాలు జరుగగా ఆ సమయంలో గ్రామ పెద్దలు, రెవెన్యూ, పోలీస్ అధికారులు మాట్లాడి డా.బి.అర్. అంబేద్కర్ విగ్రహంను ఘనంగా ఏర్పాటు చెయ్యడం జరిగింది. సుమారు 3 సంవత్సరాలుగా గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రస్తుత పోటో కూడా చూడవచ్చు.

కానీ పాత వీడియోస్ ను కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో మరలా పోస్టు చేస్తూ ఫేక్ న్యూస్ వ్రాస్తూ షేర్ చెయ్యడం జరుగుతుంది. అట్టి వారిపై జిల్లా సోషల్ మీడియా సెల్ నిఘా ఉంచింది. వారిని గుర్తించి చట్ట ప్రకారం కేసులు నమోదు చెయ్యడం జరుగుతుంది కావున సోషల్ మీడియాలోఎవ్వరు కూడా ఫేక్ న్యూస్ ను సర్కులేట్ చేయవద్దు. ఉల్లగించిన వారి పై కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందని తెలిపారు.

# విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండించండి

## సిపిఐ(ఎం)జిల్లానాయకుడు గుడవర్తినాగేశ్వరరావు

నేలకొండపల్లి ఏప్రిల్1(విజన్ఆంధ్ర) ప్రతినిధి : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం విక్రయించడాన్ని నిరసిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో ప్రభుత్వం విద్యార్థులను అక్రమ అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను భగ్నం చేసేందుకు ప్రభుత్వం పోలీసులతో ముందస్తు అరెస్టులు చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు ప్రతి ఒక్కరు ఖండించాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం సిపిఐ(ఎం) నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రభుత్వ తీరుపై గుడవర్తి నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రజాపాలనంటూ గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడే స్వేచ్ఛ లేకుండా, నిరసన తెలిపే, ధర్నాలు చేసే హక్కు లేకుండా అణిచివేసేలా వ్యవహరించడం ప్రభుత్వ నియంతృత్వ విధానానికి నిదర్శనం అన్నారు. హైదరాబాదు మహానగరంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన వందలాది భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధి, ఉద్యోగాలు, ఐటీ రంగం పేరుతో విక్రయించేందుకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయించే ఆలోచనను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను సిపిఐ(ఎం) నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఇంటూరి అశోక్, రాసాల నవీన్, బొడ్డు మధు ఉన్నారు.



# సన్న బియ్యంతో ప్రతి పేదవాడి గడపలో ఆనందం

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు

### సన్న బియ్యం తో వంట చేసి కార్పొరేటర్ కు వడ్డించిన వడ్డెర బస్తీ కి చెందిన రాజు సరిత కుటుంబం

ఎల్ బి నగర్ :విజన్ ఆంధ్ర.ఏప్రిల్ 1 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సన్న బియ్యం లబ్ధిదారులు తీసుకొని తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సన్న బియ్యం తీసుకొని వాటితో భోజనం తయారు చేసి వడ్డెర బస్తికి చెందిన రాజు,సరిత దంపతులు స్థానిక కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి ని ఆహ్వానించి వడ్డించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ప్రతి పేదవాడి మూడు పూటల అన్నం తినగలుగుతారని లబ్ధిదారులు సరిత రాజు తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో రకంగా సంక్షేమ ఫలాలను అందిస్తుందని కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. సన్న బియ్యం తో ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడగలుగుతున్నామని ఇది ప్రజా ప్రభుత్వం,ప్రజా పాలన ప్రభుత్వమని పేదవారిని ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆ విధంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని కార్పొరేటర్ తెలిపారు.



దేశం గర్వించదగ్గ పథకాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు...

# ఏఐ ఆధారిత నాన్-ఇన్వేసివ్ చికిత్స ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్

హైదరాబాద్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : ఆరోగ్య సంరక్షణలో ప్రముఖ సంస్థ అయిన కేర్ హాస్పిటల్స్ జోగో హెల్త్తో కలిసి, కృత్రిమ మేధస్సు(ఏఐ) ఆధారిత నాన్-ఇన్వేసివ్ చికిత్సను బంజారా హిల్స్ కేర్ హాస్పిటల్స్ లో ప్రారంభించినట్లు కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డా.నిఖిల్ మాథూర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ వినూత్న చికిత్సా విధానం ప్రత్యేకంగా న్యూరో, యూరో, గాస్ట్రో సంబంధిత సమస్యల కోసం రూపొందించినట్లు చెప్పారు. అమెరికాలో అభివృద్ధి చేయబడిన జోగో హెల్త్ సాంకేతికత, ప్రత్యేకమైన వేర్బుల్ ఎలక్ట్రో మయోగ్రాఫీ(ఈఎంజీ) సెన్సార్లు, కృత్రిమ మేధస్సు, తక్షణ బయోఫీడ్బ్యాక్ ద్వారా నరాల పనితీరును మెరుగుపరిచేలా రూపొందించ బడిందన్నారు. హార్వర్డ్ మెడికల్ స్కూల్, మయో క్లినిక్తో పరిశోధనల ద్వారా పరీక్షించబడిన ఈ సాంకేతికత ఇప్పటికే అమెరికా, కెనడా, ఆసియాలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉపయోగంలో ఉందన్నారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ సీఓఓ బిజు నాయర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నూతన వైద్య సాంకేతికతలను రోగులకు అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. జోగో హెల్త్ సహ వ్యవస్థాపకులు, ప్రెసిడెంట్ శివ నటరాజ్ మాట్లాడుతూ సాంకేతికత ద్వారా రోగుల రికవరీ వేగంగా జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఆకాశ్ చౌదరి(క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ గాస్ట్రోఎంటరాలజీ), డా. ఉమేష్ టీ(క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజీ), డా.పి.వంశీ కృష్ణ(సీనియర్ కన్సల్టెంట్, హెచ్ఓడీ యూరోలాజీ), వారి బృందం, విభాగాధిపతులు, సీనియర్ డాక్టర్లు, జోగో హెల్త్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 1 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన నేపథ్యంలో జిల్లాలో కురవి మండలం లో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆయన వెంట స్థానిక తాసిల్దార్ సునీల్ రెడ్డి ఉన్నారు.

## తక్షణ దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలే

### జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి



జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): వేసవిలో తక్షణం ప్రజల దాహార్తిని తీర్చడంలో చలివేంద్రాల పాత్ర కీలకమని అందువల్ల ప్రధాన కోడలు బస్టాండ్లు రైల్వే స్టేషన్లలో ప్రజల సౌకర్యం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జనగామ రూరల్ సీఐ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద మహా దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్,ఆయన కుమారుడు వేద కుమారులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలను అభినందించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకునేందుకు ప్రయత్నించాలన్నారు నీటి సంపదలను కాపాడడంలో ప్రజలు చైతన్యం కావాలని సూచించారు. దేవాలయాలు, ప్రజా కూడళ్ళు వంటి ప్రాంతాల్లో కూడా చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ ఇతర పోలీస్ సిబ్బందితో పాటుగా స్థానికులు సాయిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, గ్రామస్తులు, వైశ్య సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

## కూకట్ పాల్లి లో సినీనటి అనన్య నాగళ్ల సందడి.

### అధర్వ జ్యువెలర్స్ ప్రారంభం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 01: కూకట్ పల్లి కెపిహెచ్బి కాలనీ ఫేస్..3 లో ప్రముఖ సినీ నటి అనన్య నాగళ్ల సందడి చేశారు . నూతనంగా ఏర్పాటు చేసిన అధర్వ జ్యువెలర్స్ ను సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై స్టోర్ యజమానురాలు రాధిక విశ్వనాథం తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, " అధర్వ జ్యువెలరీలో క్వాలిటీకి ప్రాధాన్యత ఇస్తూ, 91.6 హాల్‌మార్క్ జువెలరీనే విక్రయిస్తున్నాం. కస్టమర్ సంతృప్తి మా లక్ష్యం" అని తెలిపారు. అంతేకాకుండా, నూతనంగా ప్రారంభించిన ఈ స్టోర్‌ను ప్రతి ఒక్కరూ సందర్శించి, తాజా కలెక్షన్‌ను కొనుగోలు చేయాలని ఆమె ఆకాంక్షించారు. కస్టమర్ల సహకారంతో చిన్న స్టోర్ నుంచి ఇంత పెద్ద స్టోర్ ప్రారంభించగలిగామని తనకు సహకరించి కస్టమర్లకు కుటుంబ సభ్యులకు కృతజ్ఞత భాగంగా ఉంటానని వెల్లడించారు.



## యునివర్శిటీ భూములను వేలం వేయడం ఆపాలి

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర ): కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల భూమిని వేలం వేయడం ఆపాలని సిపిఎం పెద్దవూర మండల కార్యదర్శి దుబ్బ. రామచంద్ర, సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఎస్.కె బషీర్ డిమాండ్ చేశారు. మంగళవారం హెచ్ సి యు భూములను వేలం వేయడానికి వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెల్లానివ్వకుండ పెద్దవూర పోలీస్ స్టేషన్ లో ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ భూములను వేలం వేస్తూ కార్పొరేటు సంస్థలకు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతలా వ్యవహరించద్దని, నిరసన తెలిపే హక్కును క్రిపడేసే ప్రయత్నం చేస్తుందని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం సమంజసం కాదన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన ప్రభుత్వం,



అలా చేయకుండా భూములను అమ్మే ప్రయత్నం చేస్తుందన్నారు. భవిష్యత్తు విద్యార్థుల కోసం ఉపయోగపడే విశ్వవిద్యాలయాల భూమిని వేలం వేయకుండా ఆపాలని, జేసీబీలను వెనక్కి పంపాలని శాంతియూత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సాయి కృష్ణ,దోరెపల్లి మల్లయ్య తదితరులను అరెస్ట్ చేశారు.

## ధర్మగురు హీరాసుక్క జెండా ముండాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - గాదిగూడ రాంపూర్ రాంపూర్ ఆదివాసీ ప్రధాన్ సమాజ్ పెద్దలు డిమాండ్

గాదిగూడ,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర ) ఇంద్రవెల్లి మండలంలని కెస్లాపూర్ నాగోబా దేవస్థానం సమీపంలో ఉన్న గోండి ధర్మ గురు హీరాసుక్క జెండా ముండాలను మే 27న గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన వారిను గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం రాంపూర్ గాదిగూడ మండల ప్రధాన్ సమాజ్ డిమాండ్ చేశారు. పురాతన కాలం నుండి ఆదివాసి తెగలు కలిసి కట్టుగా ఉన్నాయని అన్నారు. కొంత మంది స్వార్థంతో రాజకీయ అవసరాల కోసం కులాల చిచుపెట్టాలని చూస్తున్నారు. అంత వాళ్లకు ధైర్యం ఉంటే ముఖముఖి చరిత్రతో చర్చ చేయాలి కాని దొంగాచాటుగా ఇలా చేయడం సరి కాదని మండిపడ్డారు. ఇలాంటి పిచ్చి పనులు చెయ్యకుండ ఆదివాసీ 9 తెగల కలిసి కట్టుగా ఉండాలని కోరారు.



తక్షణమే దుండగులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన్ సమాజ్ రాంపూర్ పటేల్ సిడం రాంచందర్,
మాజీ సర్పంచ్ ఆత్రం వామన్, గేడం ఆనందరావు,
మెస్రం దత్త,మెస్రం పూరషోత్తం,అర్కా జ్ఞానేశ్వర్, గేడం సీతారాం,గేడం రాందాస్, గేడం దేవరావు, హేరేకుంరా సంభాజీ, గేడం ప్రదీప్,సమాజ్ పెద్దలు పాల్గోన్నారు.

## బెట్టింగ్ పై ఉక్కు పాదం

అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, (విజన్ ఆంధ్ర) యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపీఎల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలిపారు.

వివరాలలోకి వెళితే....

Cr.No. 139/2025 U/Sec. TS గేమింగ్ చట్టం యొక్క 9(1) నిన్న అంటే 31.03.2025 నాడు 18.35 గంటలకు I(S%. అశోక్) HC-2195, PC-3147తో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఆదిలాబాద్‌లోని డైట్ గ్రౌండ్‌లో కొందరు వ్యక్తులు ఆన్‌లైన్ ( సి ఆర్ ఐ సి బి ఈ టి99 యాప్) ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే నేను HC &PCతో కలిసి ఆదిలాబాద్‌లోని డైట్ గ్రౌండ్ లోకి పరుగెత్తగా, ఒకరు జోగు సాయికుమార్, తండ్రి : పోచన్న, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: మున్నూరు కాపు, వృత్తి : బైక్ మెకానిక్, నివాసం కచ్చకంటి గ్రామం, ఆదిలాబాద్. ఓపెన్ ప్లేస్ డైట్ గ్రౌండ్ ఏరియాలో 18.45 గంటలకు ఆన్‌లైన్ ద్వారా ఐపీఎల్ మ్యాచ్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విచారణలో A2, A-1 అని ఒప్పుకున్నాడు. షేక్ సజీద్ తండ్రి షేక్ హనీఫ్, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి బైక్ మెకానిక్, నివాసం రామై విలేజ్, ఆదిలాబాద్ కమిషన్ నేరం చేసి తన నేరాన్ని అంగీకరించాడు. మరియు A1 ఫోన్‌ను పరిశీలించగా, అతను ఆన్‌లైన్ బెట్టింగ్ సిఆర్ఐసిబిఈటి99 యాప్‌లో నమోదు చేసుకున్నట్లు మరియు A2 నుండి డబ్బు తీసుకుంటున్నట్లు కనుగొనబడింది. ఈ మేరకు ఈరోజు అతడిని అరెస్టు చేశారు. వెంటనే నేను A1 మరియు A2 నిందితుల ఒప్పుకోలు మరియు స్వాధీనం పంచనామాను నమోదు చేసాను. అనంతరం వీరి వద్దనుండి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు అని,

తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

అలాగే ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు.

ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై బెట్టింగ్ ప్రోత్సహించిన, నిర్వహించిన, బెట్టింగ్ పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, ఎస్పీ సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు.

జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐ బి సునీల్ కుమార్, కరుణాకర్, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ మాకొద్దు

- ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ అనుమతులు రద్దు పరచాలి
- కనీస వసతులు కరువు పట్టించుకోని అధికారులు
- అనుమతి కోసం పెద్ద మొత్తంలో అధికారులకు ముడుపులు ముట్టినట్లు బలమైన ఆరోపణలు

అనంతపురం విద్య , ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా త్వరలో రానున్న డీఎస్సీ నోటిఫికేషన్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు ప్రత్యేకంగా ఉచిత డీఎస్సీ కోచింగ్ శిక్షణ ఇవ్వాలని వాటికోసం ప్రభుత్వం వందల కోట్ల రూపాయలను ఖర్చు చేయనుంది. అయితే విద్యార్థులకు శిక్షణ ఇచ్చే డీఎస్సీ కోచింగ్ సెంటర్ల స్థితిగతులు ఫలితాలు వాటి మౌలిక వసతుల వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థుల అభిప్రాయాలకు అనుగుణంగా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే ఇందుకు విరుద్ధంగా ఎంత మాత్రం నిబంధనలు విద్యార్థుల మెరుగైన ఫలితాలు లేని కోచింగ్ సెంటర్ ను ఎంపిక చేయడంలో ఆ డీఎస్సీ కోచింగ్ సెంటర్ పై అధికారులకు ఎందుకంత ప్రేమో అర్థం కాని పరిస్థితి. ఆ డీఎస్సీ కోచింగ్ సెంటర్ లో విద్యార్థులకు కనీస వసతులు (మరుగుదొడ్లు, మంచినీరు, గాలి వెలుతురుతో పాటు విశాలమైన గదులు) కూడా లేకుండా ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్న ఆ డీఎస్సీ కోచింగ్ సెంటర్ అనుమతులు వెంటనే సంబంధిత అధికారులు రద్దు చేసి అన్ని వసతులు ఉన్న డీఎస్సీ కోచింగ్ సెంటర్ల ను ఎంపిక చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయుచున్న నిధులను సక్రమంగా వినియోగించి ఎస్సీ ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తు కోసం కాకుండా అధికారుల స్వలాభ కోసం ఆ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడితో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వం విడుదల చేయుచున్న నిధులను కొల్లగొట్టడానికి కొందరు అధికారులు వారితో లాలూచీపడినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. ఆ లాలూచీ ప్రేమే ఉచిత డీఎస్సీ కోచింగ్ కు అనుమతి లేకపోయినప్పటికీ పేద డీఎస్సీ విద్యార్థులకు ఆ కోచింగ్ సెంటర్ పై ఇష్టం లేకపోయినా సరే , కేవలం అధికారులకు ఇష్టంతోనే ఆ కోచింగ్ సెంటర్ ను ప్రత్యేకంగా ఎంపిక చేసినట్లు తెలిసింది. ఆ కోచింగ్ సెంటర్ ఏది? ఏ ఏ అధికారులకు ఆ కోచింగ్ సెంటర్ తో సంబంధం ఉంది, ఎప్పుడు ఎంపిక చేశారు, ఆ డీఎస్సీ కోచింగ్ సెంటర్ వివరాలను పూర్తి సమాచారంతో మరో సంచికతో పాఠకుల ముందు ఉంచుతామని సవినయంగా తెలియజేస్తున్నాము.

# శ్రీరామ కళ్యాణానికి కడియంకు ఆహ్వానం

-ఎమ్మెల్యేను ఆహ్వానించిన జీడికంటి దేవస్థాన ధర్మకర్తల మండలి



జనగామ ప్రతినిధి, (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లాలోని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం లింగాలఘనపూర్ మండలం జీడికల్ గ్రామంలోని శ్రీ వీరాచల రామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 6న శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీరామ కళ్యాణం నిర్వహించనున్నారు. ఈ కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆలయ ఈవో,ధర్మకర్తల మండలి సభ్యులు,అర్చకులు మంగళవారం హన్మకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కళ్యాణానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు అందజేసి స్వామి వారి కల్యాణ వేడుకకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ధర్మకర్తల మండలి చైర్మన్ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ క్షతగాత్రులను పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటిన పోలీసులు



ఎడపల్లి,ఏప్రిల్ 1:(విజన్ ఆంధ్ర) ఎడపల్లి మండలం సాటాపూర్ గేట్ సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వడ్ల లారీ బోల్తా పడడంతో వడ్ల బస్తా లు చెల్లాచెదురు అయ్యాయి, రోడ్డు పై పడ్డాయి. విషయం తెలుసుకున్న ఎడపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఎస్ఐ. వంశీకృష్ణ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పోలీస్ సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రిస్తున్నారు.ఈ సమయంలో బైక్ పై ఇద్దరు యువకులు వడ్ల బస్తాలను"డీ"కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తము తరలించేందుకు అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగ,అంబులెన్స్ రాక ఆలస్యం అయ్యింది.దింతో ఎస్ఐ.వంశీకృష్ణారెడ్డి హుటా హుటిన తమ పోలీస్ వాహనంలో క్షతగాత్రులు ఇద్దరిని చికిత్స నిమిత్తం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలు కాపాడారు. క్షేత్రగాత్రులు మంగల్ పాడ్ గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు.





# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న... శేరి సతీష్ రెడ్డి.

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 01: కాంగ్రెస్ పార్టీ మరియూ ముఖ్యమంత్రి స్ఫూర్తితో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచన మేరకు,కూకట్ పల్లి నియోజకవర్గంలోని 114 కెపిహెచ్బి డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సీఎం ఆదేశాల ప్రకారం రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వని ఆనాటి (టీఆర్ఎస్ నిన్నటి బి ఆర్ ఎస్ రేపటి వీఆర్ఎస్ పార్టీ) అని మాట్లాడడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటే గరీబి హటావో అనే బాటలో నడుస్తుంది. గతంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రోటి కపడ ఔర్ మకాన్ అనే నినాదం మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుందని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండారగల్ల సంజీవ రావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, యమునా, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# పేదల పక్షపాతి సి ఎం రేవంత్ రెడ్డి.. కార్పొరేటర్ సుజాత నాయక్..



ఎల్బి నగర్. విజన్ ఆంధ్ర. ఏప్రిల్ 1 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకానికి ఎంతో ఆదరణ లభిస్తుందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని రాజీవ్ శెట్టి నగర్, నందనవనంలో చౌక ధరల దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మమతా మల్లేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# జలాభిషేకాలు,హోమాలతో పవిత్ర బ్రహ్మోత్సవాలు

వేద పండితులు కొనమంచిలి ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం ప్రాతఃకాల మంటప పూజలు,పారాయణాలు అమ్మవారికి నవ కలశ స్థపనము,భ్రమరాంబ సమేత రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము చేశారు. అనంతరం అమ్మవారికి జలబిందల అభిషేకము, మహిళల సామూహిక కుంకుమార్చన,తీర్థ ప్రసాద వినియోగం,పేద పారాయణం,మహా విద్యా పారాయణం,పవిత్రంగా హోమములు,శ్రీ మహాకాళి,మహాలక్ష్మి మహాసరస్వతి,శ్రీ కోట మైసమ్మ అమ్మవారికి ప్రీతిగా బగలాముఖి మంత్ర హోమము,అనంతరం నీరాజనం, మంత్రపుష్పములు,దర్బారు సేవ,నక్షత్ర హారతి భక్తులకు తీర్థప్రసాదాలు నిర్వాహ కమిటీ ఎండోమెంట్ సిబ్బంది అందజేశారు.వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ కోట మైసమ్మ ఆలయానికి విశిష్ట అతిథిగా వచ్చిన క్రమంలో ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఈవో వేణుగోపాలచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

## కాగజ్ ఘూట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల రవి



ఇబ్రహీంపట్నం, ఎప్రిల్ 01, (విజన్ ఆంధ్ర ) : సన్న బియ్యంతో పేదల కడుపు నింపాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారని కాగజ్ ఘూట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల రవి పేర్కొన్నారు. మంగళవారం మంచాల మండల పరిధిలోని కాగజ్ ఘూట్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కార్యక్రమాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు పేదల పక్షాన నిలబడి పేదల కోసం పోరాడుతుందని అన్నారు. నిరుపేదల ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన బీసీ మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సన్న బియ్యాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పంది,రమేష్, గ్రామస్తులు యాట జంగయ్య, మచ్చ ప్రభాకర్, కందుకూరి నాగభూషణం, కందుకూరి నగేష్, కందుకూరి భాస్కర్, యర, జంగయ్య, యాదయ్య, మైసయ్య ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెపల్లిలో సన్న బియ్యం పంపిణి ప్రారంభోత్సవం చేసిన కాంగ్రెస్ నాయకులు...

### సీఎం,ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం....

ఎడపల్లి,ఏప్రిల్ 1: (విజన్ ఆంధ్ర) : ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం ఇందిరమ్మ కమిటీ సభ్యుల చేత ప్రారంభించారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణి చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో ఇందిర మ్మ కమిటీ సభ్యులు రామావత్ పీర్య నాయక్, గోవింద్,డ్వాక్రా మహిళా సంఘం మాజీ అధ్యక్షు రాలు రత్న,మరియు స్వరూప,కాంగ్రెస్ పార్టీ సీని యర్ లీడర్ మెగావత్ సరిదాస్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాత కలెక్టరేట్, పాత రిమ్స్ భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప,ఏప్రిల్ 1: (విజన్ ఆంధ్ర) పోటీ పరీక్షల సంసిద్ధం అయ్యే విద్యార్థులు కోసం బీసీ భవన్ ను మరింత వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక పాత రిమ్స్, పాత కలెక్టరేట్లోని ప్రాంగణాలను,భవనాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా పాత రిమ్స్ లోని ఖాళీ స్థలాల ప్రాంతాలనుపరిశీలించారు. అనంతరం పాత రిమ్స్ వెనుక భాగంలో నూతనంగా నిర్మించిన బీసీ వెల్ఫేర్ భవనాన్ని బీసీ సంక్షేమ శాఖ అధికారితో కలిసి మీటింగ్ హాలు ,తరగతి గదులు, ఇతర రూములను పరిశీలించారు. బీసీ వెల్ఫేర్ భవన్ ఫండ్స్, మెయింటెనెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు. బీసీ వెల్ఫేర్ భవనాన్ని మరింత వినియోగం లోకి తీసుకురావాలనిఅధికారులను ఆదేశించారు. అనంతరం పాత కలెక్టరేట్ లోని ప్రాంగణాలను, గదులను పరిశీలించి అక్కడి గత



వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, బి.సి వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ న్యాయవాది ప్రీతం దేశాయి అకాల మరణం...

### అశ్రునయనాలతో ఘన నివాళి...



బోధన్,ఏప్రిల్ 1(విజన్ ఆంధ్ర) : ప్రముఖ న్యాయవాది,రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజ్ ప్రముఖులు,బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు,బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరరావు దేశాయ్ గారి కొడుకు, న్యాయవాది ప్రీతం దేశా య్ ఆకస్మికంగా మరణించారు. ప్రీతం దేశాయి మరణం పట్ల న్యాయవాదులు,రాజకీయ నాయ కులు,కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు. కల్మషం లేని మనసుగల ప్రీతం దేశాయికి శ్రద్ధాంజలి ఘటించారు. అయన మరణం ప్రతి ఒక్కరు జీర్ణించుకోలేకపోతున్నారు. న్యాయవాది వృత్తి ని కొనసాగిస్తూ అందరితో కలగొలుపుగా ఉంటున్నా ప్రీతం దేశాయ్ మృతి తీరని లోటని న్యాయవాదులు,రాజకీయ నాయకులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రీతం దేశాయ్ మృతకి సంతాపం తెలుపుతూ,ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ భగవంతుడిని కోరుతున్నట్లు తెలిపారు.

# కమిషన్‌ల కోసమేనా హెచ్ యుసి భూములు అమ్ముతారా..?

## సీఎం ను ప్రశ్నించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపూరి అరవింద్....

## భూ ములు అమ్మినోడికి..కొన్నోడి కి గ్యారెంటీ లేదు..

## విద్యార్థుల జీవితాలు నాశనం అవుతాయి...

## రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రుల వల్ల...

## భూములకు నోటిఫైడ్ చేసి బోండ్రిలు కట్టి సైలెంట్ గా యువ రీసిటికి అప్పగించాలి...ఎంపి ధర్మపురి అరవింద్ డిమాండ్....



నిజామాబాద్,ఏప్రిల్ 1: (విజన్ ఆంధ్ర) హెచ్ సియు భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్ముకుంటామని అంటున్నాడో దాన్ని బ్యాక్ గ్రౌండ్ ఇచ్చిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్య లు ధర్మపురి అరవింద్ ఆరోపించారు. ఈ సందర్భం గా ఎంపి అరవింద్ మీడియతో మాట్లాడుతూ.. బేసిక్ గ రేవంత్ రెడ్డి జేసిబిలు ఓల్డ్ సిటిలో నడువ వని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పిల్లల మీదా నడవడానికి సిద్ధంగా ఉందని అన్నా రు. రేవంత్ కి అడ్మిస్ట్రేషన్ సున్నా,నాలేడ్జ్ సున్నా, ఈయనకు రియల్ ఎస్టేట్ తప్ప ఏది కూడా చేత గాదని అన్నారు. ఈయనా పెద్ద రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రి అని ఆరోపించారు. రాహుల్ గాంధీకి తాను చెబుతున్న కమిషన్ లేకపోతే ఈ భూమి అమ్ముకుని 40 వేల కోట్లు ఏదైతే వస్తాయో అందు లో నీకు పర్సంటేజ్ లేకపోతే ఇమ్మిడియేట్లిగ రేవంత్ రెడ్డిని ఆపమని అన్నారు. రోహిత్ వేముల చనిపోయినప్పుడు నీవు వచ్చి హెచ్ యుసి విద్యార్థులకు ఏమని హామీ ఇచ్చావని అన్నారు. ఇవ్వాలా నీ కమిషన్ లు,పర్సంటేజిల కోసం ఏ ప్యాకేజికైతే రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవీ ఇచ్చినావో దాని పైసల కోసం రియల్ ఎస్టేట్‌లో భాగస్వామ్య మైనారా..? అనీ ప్రశ్నించారు. నీవు అనుకుంటే నీ ముఖ్యమంత్రిని,నీ పార్టీని ఆపి పి య్యాలని అన్నారు. నిన్న జింకలు చనిపోయాయి, నెమలిలు అనేకం చనిపోయాయని,నీకు తెలియ దా అని అన్నారు. మీ నాయనమ్మ పెట్టిన యూని వర్సిటీ అని అన్నారు. ఇది లోబలి ప్రావినేన్స్ ఉన్న ఎమ్మినేన్స్ యూనివర్సిటీ అని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన ఉన్నప్పుడు దీనికి ఒక ఇంటర్ నేషనల్ స్టాండెడ్ చేద్దామన్న ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నదని పేర్కొన్నారు. ఈయననేమో జాగలు అమ్ముకుం టున్నారని ఆరోపించారు. దీన్ని పూర్తిగా ఖండించడమే కాదు పూర్తి స్థాయిలో వ్యతిరేకస్తు న్నామని అన్నారు. ఈ దొంగలు ఏదైతే కేసీఆర్ ప్రభుత్వం ఉండేనో 10 సంవత్సరాలు కావాలనే దీన్ని నోటిఫైడ్ చేయలేదని ఆరోపించారు. ఈ రోజు వీరు కూడా నోటిఫైడ్ చేస్తలేరని అన్నారు. తమ తక్షణ డిమాండ్..యూనివర్సిటీకి సుమారు 2500 ఎకరాలు తక్షణమే యువర్సిటీ కి నోటిఫై చేయాల ని,లేకపోతే రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రులుచాలా మంది వస్తారు,పోతారని అన్నారు. మొదట 400 ఎకరాలకు ఆక్షన్ చేయడానికి కనీసం రివ్యూ కమి టీ వేసుకోవాలని అన్నారు. ఈ ఏరియాలో సుమా రు 700 పక్షులు ఉన్నాయని,ఇందులో కొన్ని ఎక్సిడెంట్ అయ్యే పక్షులు ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి కి భూములు అమ్మాలే కమిషన్లు మింగాలే తప్ప ఆయనకు మరో ధ్యాస లేదు, నాలెడ్జ్ లేదు అని,ఆయన చేసే వాగ్దానాలన్నీ దొంగ వాగ్దానాలే నని ఆరోపించారు. వేల కోట్లు రూపాయలు ముఖ్యమంత్రి పదవీ ఇవ్వడానికే గాంధీ లకు ఇచ్చిన వాగ్దానాలేనని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు ప్రజలకు అమలు చేయడానికి కాదని,గాంధీలకి అమలు చేయడానికని అన్నారు. ఈ సందర్భంగా నోటిఫికేషన్ రావాలి,యూని వర్సి టీ పేరున జాగా అంతా నోటిఫైడ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. అక్కడ అసిస్మెంట్ జరుగాలని అన్నారు. పిల్లలను ఎవరినైతే డీటేన్ చేశారో తక్షణ మే రిలీజ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే రెండున్నర వేల ఎకరాల ల్యాండ్ కు పర్మినెంట్ బోండ్రి కట్టి నోటిఫైడ్ చేసి సైలెంట్ గా యూని వార్సిటికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎవరైనా వచ్చి అక్షన్ పెట్టినా,కొన్నోడికి కూడా గ్యారెంటీ లేదని స్పష్టం చేశారు. ఇది గ్రీన్ ట్రిబ్యున ల్ లు,కోర్టులు అన్ని దింట్లోనివే అమలావుతాయ ని అన్నారు. అది కొన్నోడు ముందుకు పోడు అమ్మి నోడు ముందుకు పోడని,పిల్లల జీవితాలు నాశనం అవుతాయని,ఈ రియల్ ఎస్టేట్ ముఖ్య మంత్రులు చెయ్యవటి అని ఆరోపించారు. హెచ్ సియు భూములను కొననివ్వము,అమ్మనివ్వమని ఎంపి అరవింద్ స్పష్టం చేశారు.

# పేదల కడుపు నింపాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



డిచ్‌పల్లి, ఎప్రిల్ 01, (విజన్ ఆంధ్ర) : సన్న బియ్యంతో పేదల కడుపు నింపాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కార్యక్రమాన్ని కోట్ల భాస్కర్, ఎయ్య జమున శివకృష్ణలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పోరాడుతుందని , నిరుపేదల ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన బీసీ మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని వారు పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నజీర్, మేక దమ్మారెడ్డి, కోట్ల పద్మ, మన్నె కిషన్, మేక కిష్టన్న, పుష్ప, ఈగ నారాయణరెడ్డి, మూల్గు సామేల్, మూల్గు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యు భూములకు బదులు ప్రత్యామ్నాయంగా గాజులరామారం భూములను తీసుకోండి.- సిఎం రేవంత్ రెడ్డి కి సిపిఐ నాయకుల సూచన



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర )బీ హెచ్ సి యు భూములకు బదులు గాజులరామారంలో ఉన్న ప్రభుత్వ భూమిని తీసుకొని అభివృద్ధి చేయాలని కుత్బుల్లాపూర్ సిపిఐ నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను అభివృధి నిమ్మితం టిజీఐ ఐ సి కి కేటాయించాడన్ని అన్ని ప్రధానప్రతిపక్షాలు, విద్యార్ధి సంఘాలు,మేధావులు,పర్యావరణ వేత్తలు అభ్యంతరం తెలుపుతుంటే మొండిగా పోవడం ప్రజా పాలన అనిపించుకోదని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ప్రజల్లో వ్యతిరేకత భావం ఏర్పడుతుందని కావున సిఎం ఆ నిర్ణయాన్ని వెనక్కితీసుకొని ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని అన్నారు. గచ్చిబౌలి, హైదరాబాద్ యూనివర్సిటీ ప్రాంతాలు ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతాలని వారు అన్నారు. అభివృద్ధి ఒక్క ప్రాంతంలోనే కేంద్రీకృతం కాకుండా నగర వ్యాప్తంగా చేస్తామని సిఎం హామీలు ఇచ్చి నేడు ఆలా చెయ్యకుండా ఒక ప్రాంతానికే పరిమితం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం తగదన్నారు. ,కావున సిఎం రేవంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి అభివృద్ధి చేయాలన్నారు. . అది నేడు భూ కబ్జాదారుల చేతిలో కబ్జాలకు గురై ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తుందని వారు తెలియజేశారు. కావున సీఎం రేవంత్ రెడ్డి గాజులరామారంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని అభివృద్ధి పరచాలని సిపిఐ నియోజకవర్గ సమితి కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులందరూ కలిసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కలవాలన్నారు. గాజులరామారంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూముల పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవగాహన తీసుకువచ్చి ఇక్కడి ప్రభుత్వ భూములలో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలా పెట్టుబడులు గాజులరామారం కి వస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు అన్ని విధాలుగా లాభ పడతారని అన్నారు.

### బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందడం

# అభినందనీయం మీ సేవలు చిరస్మరణీయం

### పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికిన కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్



కడప ఏప్రిల్ 1: (విజన్ ఆంధ్ర) సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మార్చి నెలాఖరున పదవీ విరమణ పొందిన పి.రాముడు, ఏ.ఎస్.ఐ, (కడప వన్ టౌన్ పి.ఎస్), ఆర్.రాముడు, ఏ.ఎస్.ఐ (కడప వన్ టౌన్ పి.ఎస్ ), జి.చంద్రశేఖర్, ఏ.ఆర్.ఎస్.ఐ(డి.ఏ.ఆర్, కడప) లను జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటివరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్.పి భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని, కుటుంబ సభ్యులతోఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఆర్.ఐ లు టైటస్, వీరేష్, శివరాముడు, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# టీచర్ కనకచారి దశదిన కార్యక్రమంలో పాల్గొని జోహార్లు తెలిపిన యుటిఎఫ్ ఉపాధ్యాయులు

కొల్లాపూర్ ఏప్రిల్ 1: (విజన్ ఆంధ్ర) : నిబద్దత కలిగి అంకిత భావంతో పనిచేసిన యుటిఎఫ్ సీనియర్ నాయకులు పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామవాసి జె.కనకాచారి రిటైర్డ్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధాన ఉపాధ్యాయులు ఇటీవల అనారోగ్యంతో 21-03-2%శీ%25 న మరణించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడి సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా యూటీఎఫ్ పూర్వ అధ్యక్షులు,ప్రస్తుత అల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.రామదాసు అన్నారు, ఉపాధ్యాయుడు కనాకాచారి తన ఉద్యోగ జీవితం మానోపాడ్ మండలం కొర్విపాడ్ లో మొదలై పెంట్లవెల్లి, ఎల్లూర్,కొర్లకుంట గ్రామాలలో మంచి ఉపాధ్యాయునిగా,విద్యార్థులతో విద్యార్థుల తల్లిదండ్రులతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు అని, ఆయన వృత్తిలోకి ప్రవేశించింది మొదలు రిటైర్డ్ అయ్యేవరకు సామజిక స్పృహ కలిగిన యూటీఎఫ్ సంఘంలో ప్రధాన బాధ్యులుగా పని చేశారని ఆయన అన్నారు. ఈ కార్ర్యమంలో మహబూబ్‌నగర్ ఆల్ పెన్షనర్స్ నాయకులు బి. నరసింహ, పి.మృత్యుంజయ రాజు గారలు చారి గారి సేవలను గుర్తు చేసుకొన వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల యూటీఎఫ్ అధ్యక్ష, కోశాధికారులు తూర్పు కుమారస్వామి, ఆంజనేయులు తదితరులు కనకాచారి గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్ ని సద్వినియోగం చేసుకోండి:మాథ్స్ వినోబారెడ్డి

మిర్యాలగూడ ఏప్రిల్ 01విజన్ ఆంధ్ర ): మిర్యాలగూడ పదో తరగతి పూర్తయిన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్ ను ఏప్రిల్ 4 నుండి ప్రారంభిస్తున్నట్లు ఆచార్య ఐఐటి అకాడమీ నిర్వాహకులు మాథ్స్ వినోబారెడ్డి అన్నారు. ఎంతోమంది విద్యార్థులను జీరో నుండి హీరోగా మార్చిన మా ఆచార్య ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ లో మ్యాథ్స్,ఫిజిక్స్,కెమిస్ట్రీ సబ్జెక్టులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బేసిక్స్ మరియు ఐఐటి,జే.ఈ.ఈ మెయిన్స్ అడ్వాన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు వారన్నారు మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం 9848418201 కు కాల్ చేసి మీ యొక్క విద్యార్థిని,విద్యార్థుల పేర్లు ను నమోదు చేసుకోవాలని కోరారు.





# డీసీసీ అధ్యక్షు శ్రీహరి రావు కీ ఆహ్వాన పత్రిక అందుచేత

నిర్మల్ ఎప్రిల్ 1 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో గల సీతారామచంద్రస్వామి దేవస్థానం 23వ వార్షికోత్సవం, స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారికి జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈనెల 6న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో వీడిసి చైర్మన్ శంకర్, కోశాధికారి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ భీమన్న, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు గజేందర్ తదితరులున్నారు.

## విద్యాశాఖ అధికారిణి ప్రణిత కు ఘనంగా పదవీ విరమణ

## శుభాకాంక్షలు, ఆత్మీయ వీడ్కోలు

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా అధికారులు**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 01, (విజన్ ఆంధ్ర) తేదీ 31 3 2025న పదవీ విరమణ పొందిన జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీత కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం 01.04. 2025 న మంగళవారం ఓ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి , ఆర్డీఓ వినోద్ కుమార్, నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రామా రావు , జనగామ జిల్లా విద్యాశాఖాధికారి ఏడి దర్శనం భోజన్న, మాజీ బోద్ శాసనసభ్యులు రాథోడ్ బాపురావు , జిల్లా అధికారులు ఎస్సీ సంక్షేమ అధికారిణి సునీత డీపీఆర్ఓ తిరుమల, ఐసిడిఎస్ అధికారిని మిల్కా జిల్లాలోని ఎంఈఓ లు ప్రధానోపాధ్యాయులు , వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయం లో విద్యాశాఖ అధికారిణి ప్రణితను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రతీ ఉద్యోగికి తప్పనిసరి అని గత మూడున్నర సంవత్సరాలుగా విద్యాశాఖలో సేవలందించి అందరి మన్ననలను పొందారని, వారి సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు.

అనంతరం సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు వారి అనుభవాలను పంచుకున్నారు .

శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని అన్నారు.

# ఆదివాసీ లను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**తమ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ ఉన్నతంగా ఎదగాలి**

**జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.**

**లైసెన్స్ మేళ, చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరుస్తాం.**

**ఆదివాసీలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**పాల్గొన్న తొమ్మిది తెగల ఆదివాసీ పెద్దలు, రాయి సెంటర్ పెద్దలు, ఆదివాసి నాయకుల తో పోలీసుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం.**

**పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మాకు సహాయ సహకారాలు అందిస్తుంది - ఆదివాసి నాయకులు.**



ఉట్నూర్ డివిజన్ ప్రతినిధి, ఏప్రిల్ 01,( విజన్ ఆంధ్ర) : ఆదివాసీలను అన్ని రకాలుగా అభివృద్ధి చెందించాలని లక్ష్యంతో ఆదిలాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ నందు ఆదివాసులతో ఆత్మీయ సమ్మేళనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసులకు సంబంధించిన తొమ్మిది తెగల నాయకులు, పెద్దలు, రాయి సెంటర్ నిర్వాహకులు, నాయకులు ఈ ఆదివాసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... గతంలో పనిచేసిన పోలీసు ఉన్నతాధికారులందరూ ఆదిలాబాద్ జిల్లా యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను తెలియజేశారని తెలిపారు. ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేక గుర్తింపుని కలిగి ఉన్నాయని, అవి తనకెంతో ఇష్టమని పేర్కొన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రజలు ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. తమ 9 తెగల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా ఎదగాలని కోరుకున్నారు. ఆదివాసీ నాయకులు తెలిపిన సమస్యలను తనకు సాధ్యమైనంత వరకు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఆదివాసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళా నిర్వహిస్తామని ఉద్యోగాలు వచ్చిన యువత ఉద్యోగాలు చేసే విధంగా నాయకులు తల్లిదండ్రుల ప్రోత్సహించాలని తెలిపారు. చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామాన జిల్లా పోలీసు యంత్రాంగంతో పోలీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహించి చైతన్య పరుస్తామని తెలిపారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం నేరంగా ఉన్నందున ప్రత్యేకంగా యువతకు లైసెన్స్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆదివాసి నాయకులు తెలియజేస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం తమకు ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తుందని, తోడ్పాటను అందిస్తుందని, తెలపడం తనకెంతో అనందదాయకమని అన్నారు. ఆదివాసులు గంజాయి మాదకద్రవ్యాల బారిన పడకుండా దళారుల ద్వారా మోసపోకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆదివాసి నాయకులు తెలిపిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని పలువురు నాయకులు శాలువాతో సత్కరించడం జరిగింది, తదుపరి ఆదివాసీ నాయకులతో కలిసి సామూహికంగా భోజన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు గోడం గణేష్, జిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్,మెస్రం మనోహర్, మెస్రం వెంకటరావు కెస్లాపూర్ ఆలయ పీఠాధిపతి ఆదివాసి సార్ మేడిలు, పటేల్, 9 తేగల నాయకులు, పెద్దలు, ఉట్నూర్ సీఐ జి మొగిలి, జైనథ్ సిఐ డి సాయినాథ్, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్సైలు మనోహర్, సునీల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి గ్యాస్ట్రో వైద్యుడు

**- గ్యాస్ట్రో ఓపెనింగ్ ప్రారంభించిన డైరెక్టర్**

**- అందుబాటులోకి వచ్చిన గ్యాస్ట్రో సేవలు**

**- రిమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వినియోగించుకోవాలి**

**- డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్**



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గల స్థానిక రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గ్యాస్ట్రో ఎంట్రనాలజీ సేవలను మంగళవారం రోజు రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జయసింగ్ రాథోడ్, రిమ్స్ ఆస్పత్రి సూపర్డెంట్లు డాక్టర్ అశోక్ డాక్టర్ సత్యనారాయణ ఆర్ ఎం ఓ డాక్టర్ చంపత్ రావు లలో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రిలో ఇప్పటివరకు మూడు రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొత్తగా మంగళవారం రోజు గ్యాస్ట్రో ఎంట్రనాలోజి సేవలు రీమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఇప్పటివరకు న్యూరో సర్జరీ యూరాలజీ క్యాన్సర్ పిల్లల సర్జరీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ యవత్ మాల్ నాగపూర్ ఇతర ప్రాంతాలకు ప్రజలు వెళ్ళవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అన్ని రకాల పరికరాలతో పాటు పరీక్షలతో పాటు ఆపరేషన్లకు అవసరమయ్యే అన్ని రకాల మిషన్లు అందుబాటులో ఉన్నాయని డైరెక్టర్ తెలిపారు. ప్రతి మంగళవారం మరియు గురువారం రోజు గ్యాస్ట్రో కి సంబంధించిన వైద్యులు డాక్టర్ వివేక్ రాథోడ్ మంగళ మరియు గురువారలో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు

ఓపీ సేవలు అందుబాటులో ఉంటాయని ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# దివ్యదర్శనానికి పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 01, (విజన్ ఆంధ్ర) కఠోర దీక్షను పాటిస్తూ అదిలాబాద్ జిల్లా నార్నూర్ నుంచి పౌరదేవి వరకు దాదాపు 200 కిలో మీటర్లు పాదరక్షలు లేకుండా పాదయాత్రగా వెళ్తున్న సేవాలాల్ భక్తులకు మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలో గల గాయత్రి గార్డెన్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్రగా వచ్చిన సేవాలాల్ భక్తులకు స్వాగతం పలికి దీక్ష గురు ప్రేమ్ సింగ్ మహరాజ్ కు ఆదిలాబాద్ లో అపూర్వ స్వాగతం పలికి శాలువాతో సన్మానించి రథంతో పాటు పాదయాత్రగా గాయత్రి గార్డెన్ కి చేరుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## దుర్గ అమ్మవారికి పంచామృత అభిషేకం



స్టేషన్ ఘన్ పూర్, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): జనగాం జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మంగళవారం పంచామృత అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మావురపు రాజశేఖర్-గీత, రాపోలు శేషారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, పండుగ రాజేశ్వర్, పండగ బుచ్చయ్య, రాపోలు శేషారెడ్డి, పండుగ కనకయ్య, పర్శ రాజు, మావురపు రాజశేఖర్, ఎడమ నాగరాజు, అక్కెనపల్లి రాములు, పండుగ ఉప్పలయ్య, పోలు వికాస్, నారబోయిన గోపాల్, నీల శ్రీనివాస్, పండుగ రాజేందర్, పర్శ క్రాంతి, నారబోయిన వెంకటయ్య, కుసుమ రవి, మల్లాచారి, మహిళలు పాల్గొన్నారు.

## అష్టదళ పాద పద్మారాధన పూజ

స్టేషన్ ఘన్ పూర్, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శ్రీ స్వామివారికి 'అష్టదళ పాద పద్మారాధన పూజ' నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు-కిరణ్మయి రూ. 516లు చెల్లించి పూజ జరిపించుకున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. కార్యనిర్వాహణాధికారి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ మోహన్, అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతనంగా సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి విరాళం అందజేత

### తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

శివంపేట ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర) శివంపేట మండలం లింగోజిగూడ గ్రామపంచాయతీ తండాలో గిరిజనుల ఆరాధ్య దేవుడు నూతన సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 51000 వేల రూపాయలు విరాళం గుడి నిర్వాహకులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,పిలుట్ల మాజీ సర్పంచ్ సులోచన నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ రవి, గుడి



చైర్మన్ మా లోత్ గన్య మాలోత్ రమేష్, మెగావత్ శీను, మాలోత్ రమేష్, మెగావత్ రాజు, మాలోత్ గోపియా, గోపాల్, గమ్య, లాలు, జై సింగ్, మాలోత్ సంతు, మాలోత్ వేణు, మాలోత్ దుర్గ, మాలోత్ బాబు, మాలోత్ నంద, నేనావత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా

- ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయటం సరికాదులి
- నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హక్కులు హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలి
- మా పాలనలో నిర్బంధాలు ఉండవని ప్రగతి భవన్ కంచెలు తీసివేసి ఇప్పుడు ప్రజల మీదనే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.లి
- తక్షణమే అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి.లి
- 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి.లి
- ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్లి

వేములవాడ ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ క్రమంలో హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించటం వంటి సంఘటనలకు నిరసనగా శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్ధరాత్రి నుండి జిల్లాలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్,ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ ఇతర నాయకులను ముందస్తు అరెస్టు చేయటం సరికాదని అన్నారు

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ మా పాలనలో నిర్బంధాలు ఉండవని




అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఖండిస్తుందని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరు. ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కోరుతుంది.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివ, సాయి భరత్, నాయకులు రాహుల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటినుండి రేషన్ బియ్యం మాఫియా బంద్..

- రేషన్ డీలర్ల ముందు మహిళల సందడి.
- సన్న బియ్యం పంపిణీతో ప్రజలకు మేలు..
- ఒక్కొక్కరికి 6 కిలోలు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- దామోదర్ రెడ్డి ప్రజలకు ఎలాగా అందుబాటులో ఉన్నారో మేము కూడా అలాగే ఉంటాం
- పిఏసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట ఏప్రిల్ 01:(విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ బియ్యం మాఫియా బంద్ అయిపోయిందని పిఏసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం పెన్ పహాడ్ మండలం అనాజిపురం గ్రామం,7వ వార్డు, 25వ వార్డు, 4వ వార్డులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు ప్రజలు సన్న బియ్యం దొడ్డు బియ్యానికి మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని అన్నారు. రెండు కోట్ల 81 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ద్వారా ఈరోజు సన్నబియ్యం అందుకుంటున్నారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డు లేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క పేదవారికి సన్న బియ్యం తినే అవకాశం వచ్చిందని అన్నారు. గతంలో పదివేల 640 కోట్ల రూపాయలు వెచ్చించి దొడ్డు బియ్యానికి ఖర్చు చేసేవారని తెలిపారు. దీని ద్వారా దళారుల వ్యవస్థ అంతమైపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు రైతు భరోసా,రైతు బీమా, రైతు బంధు లాంటి ఎన్నో కార్యక్రమాలను చేసిందని దానికంటే ఈ సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రజలకు ఆనందాన్నిచ్చిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పేదవాళ్లకు ఇండ్లు ఇవ్వలేదని మన కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి



నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని తెలిపారు.రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన ప్రజల కోసమే పని చేస్తారని అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు మేము మీ ముందుకు వచ్చామని ప్రజలకు దామోదర్ రెడ్డి ఏ విధంగా అందుబాటులో ఉన్నారో ఇప్పుడు మేము కూడా మీకు అదే విధంగా అందుబాటులో ఉంటామని మీకు ఎటువంటి సమస్యలు వచ్చినా ప్రజా దర్బార్ లో చెప్పుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ మండలం ఎమ్మార్వో లాలు, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్, తూముల భుజంగరావు, కుంభం రాజేందర్ రేణుక, కోడి శివ యాదవ్, కోల నాగరాజు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సిరివెళ్ల శబరి, మకట్ లాలు, మధ్యబోయిన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రామ శాఖ అధ్యక్షులు మీదిమళ్లపు దామోదర్ రెడ్డి, రేషన్ డీలర్ పర్వతపు రాంబ్రహ్మం, దైద రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం..





## ల్లిగోరి, కనిపర్తి గ్రామాలల్లో సన్నబియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..

రేగొండ,ఏప్రిల్ 1, (విజన్ ఆంధ్ర ). రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం అందిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు రేగొండ మండలంలోని కనిపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఆహార భద్రత రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ను అందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరంన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఎమ్మెల్యే అన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. అంతేకాకుండా దొడ్డు బియ్యం తినలేని పేద వర్గ ప్రజల ధనికులు తినేలా సన్న బియ్యాన్ని అందజేస్తూ, అక్రమ బియ్యం దందా పూర్తిగా తమ ప్రభుత్వం లో అరికట్టి అర్హులైన పేదలకు సన్న బియ్యం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర పేర్కొన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 13 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 13,01,508 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం కనిపర్తి గ్రామంలో రూ. 2 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటారును ఎమ్మెల్యే స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలల్లో స్థానిక తాసిల్దార్ అరవింద్, ఎంపీడీవో గడ్డం రాంప్రసాద్, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంబాబు లబ్ధిదారులకు అందించగా, కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, సి ఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జయం రావు, ఎన్ఎస్ఆర్ అధినేత నాయినేని సంపత్ రావు, భూపాల్ పల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య, మాజీ జెడ్పిటిసి పత్తి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, సూధనబోయిన ఓం ప్రకాష్, తోకల సురేందర్ రెడ్డి, బోయిన వినోద్ కుమార్ ,మాజీ సర్పంచ్ లు కాసెట్టి రాజయ్య, కొమ్మిడి పద్మ కొమరారెడ్డి, తోట ఈదయ్య, సదయ్య, చిగురు మామిడి రాజు, మాజీ ఎంపిటీసీలు ఎర్రబెల్లి రవీందర్రావు, చిగురు మామిడి కుమారస్వామి, దుగ్యాల రాజేశ్వరరావు, పట్టెమ్ శంకర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వైనాల ప్రభాకర్, కానుగుల తిరుపతి, ఉమ్మడి మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు పొనుగోటి వీరబ్రహ్మం, కనకం రమేష్ ,తుమ్మనపల్లి ఓమాజీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జోరు సుదర్శన్, మండల సీనియర్ నాయకులు సూదన బోయిన రాజయ్య సందెల మధుకర్, నండే రవీందర్ ,అశోక్ ,మాజీ ఉప సర్పంచ్ రాజు మండల నాయకులు సాదు బిక్షపతి జూపాక మొగిలి, యూత్ నాయకులు జూపాక అశోక్, అచ్చ దేవేందర్, బోయిని తిరుపతి తదితర యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కర్నాటి లింగారెడ్డి....



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర)బీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని స్థానిక పెద్దవూర గ్రామంలో మండల అభివృద్ధి ప్రదాత నల్లగొండ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కర్నాటి. లింగారెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం,సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని,ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా,పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పెద్దవూర మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకన్న, నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు, రేషన్ డీలర్ రమేష్, వెంకటయ్య, అక్బర్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్ర ఆదేశంతో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ..

రేగొండ,ఏప్రిల్1(విజన్ ఆంధ్ర) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి సన్న బియ్యం అర్హులైన ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు అందేలా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశం మేరకు రేగొండ మండలం కొడవటంచ, పోచంపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ, జిల్లా నాయకులు ఆధ్వర్యంలో రేషన్ డీలర్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్నబియాన్ని పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కొడవటంచ, పోచంపల్లి గ్రామం రేషన్ షాపులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రజలకు చేరువయ్యేలా గ్రామ కమిటీలు కృషి చేస్తున్నాయి. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కొడవటంచలో మాజీ సర్పంచ్ పబ్బ శ్రీనివాస్ గౌడ్, సమ్మయ్య, ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు ఎన్ ఎస్ ఆర్ సంస్థలు చైర్మన్ నాయినేని సంపత్ రావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూటోజు కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, మాజీ సర్పంచ్ వీర చంద్రం పాల్గొని సన్న బియ్యం పంపిణీ చేయగా, పోచంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, మండల నాయకులు ముద్దమల్ల రవి, మండల ఉపాధ్యక్షుడు గుర్రాల రాజు,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాస ప్రశాంత్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ఇల్ల రవి ప్రధాన కార్యదర్శి కట్ల అన్నారెడ్డి, మండల రైతు విభాగం ఉపాధ్యక్షుడు గంగుల వెంకట్ రెడ్డి మండల నాయకులు మోటపోతుల తిరుపతి గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాస మల్ల వెంకట్ సీనియర్ నాయకులు మడికంటి నరసయ్య జన్నపురెడ్డి మల్లారెడ్డి పంచకం మల్లారెడ్డి పంచక సాందర్ రెడ్డి కడారి అమర్ రాస మొండయ్య ఇల్లా మొగిలి కోరే రాజయ్యతదితరులు పాల్గొన్నారు.



# ఎదవారి కళ్ళలో ఆనందం చూడటమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు.. నేడూ జిల్లాలో మొట్టమొదటి సరిగా నర్సింగాపూర్ గ్రామంలో అమలు చేయడం జరిగిందన్నారు.. ఆనాడు ప్రజాపాలన పథకాన్ని కూడా మొట్టమొదలు నర్సింగాపూర్ గ్రామంలో ప్రారంభించినట్లు తెలిపారు..

గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని మధ్య దళారులకు అమ్మి వారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్లీ మనకు అమ్మాయి పరిస్థితి ఉండేది అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పరిస్థితులన్నీ చూసి పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పై దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆరు కిలోల సన్నంబి అని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు...

దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించేసిందని, ఉపాధి హామీ పథకాన్ని, గరీబి హటావో, ఇందిరమ్మ ఇల్లు, భూములేని వారికి పోడు భూములు, బ్యాంకుల జాతీయకరణ లాంటి అనేక సంక్షేమ పథకాలను పేదవారి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు... ఎన్ని పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకున్న వాటన్నింటినీ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మాత్రమే ప్రారంభించిందని అన్నారు..

ఆనాడు స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో 15 వేల గ్రామాల్లో మాత్రమే కరెంటు సదుపాయం ఉండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు ప్రతి ఇంటికి కరెంటును అందించడం జరిగిందని తెలిపారు.. రైతులను రాజుగా చేయాలని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ప్రారంభించారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు..

మన ప్రాంతంలో ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి మల్యాల ప్రాంతానికి తీసుకువచ్చి 1737 కోట్లతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులను ప్రారంభించడం జరిగిందని ఆనాటి నుండి గత పాలకులు మన ప్రాంత ప్రాజెక్టులను పడవ పడేలా చేశారని, గతంలో రుద్రంగి చందుర్తి ఫజుల్ నగర్ ప్రాజెక్టులను 2009 పూర్వమే పూర్తి చేశామని తెలిపారు..

మీ దీవెనల వల్ల ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వము వచ్చాక మళ్ళీ కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్, మర్రిపల్లి రిజర్వాయర్ పనులను ముమ్మరంగా కొనసాగుతున్నయని, సనుగుల దగ్గర లచ్చపేట తండకు వెళ్లే కాలువ పనులు, ఎర్ర చెరువు పటేల్ చెరువు, అసిరెడ్డిపల్లి కొచ్చేరుకు నీటిని తీసుకువచ్చే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు...

గతంలో రోడ్డు ఎక్కితే గాని రైతన్నకి నీటిని విడుదల చేసే పరిస్థితి ఉందని కానీ ప్రజా ప్రభుత్వంలో రైతు అడగకముందే నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు.

## పేద ప్రజలకు సన్న బియ్యం కలనెర వేర్చిన

# ఇందిరమ్మ ప్రభుత్వం

### ఇందిరమ్మ కమిటీ సభ్యుడు షేక్ మదర్ సాబ్



నేలకొండపల్లి ఏప్రిల్ 1(విజన్ ఆంధ్ర) ప్రతినిధి : పేద ప్రజల చిరకాల వాంఛ సన్న బియ్యం తినాలనే ఆకాంక్షను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు నెరవేర్చిందని అనాసాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. ఇందిరమ్మ కమిటీ సభ్యుడు షేక్ మదర్ సాబ్ చెప్పారు.మంగళవారం నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామంలో నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే చెప్పింది చేయడం. చేసేదే చెప్పడం అని మదర్ సాబ్ చెప్పారు. ప్రభుత్వాలు పేద ప్రజలకు దొడ్డు బియ్యం ఇవ్వటం వలన వారు వాటిని తినకుండా అమ్ముకుంటున్నారని. ఇప్పుడు ప్రభుత్వం సన్న బియ్యం రేషన్ కార్డు మీద అందజేయడంతో ప్రతి ఒక్కరు బియ్యం అమ్మకుండా అందరూ తినే అవకాశం ఉందని ఆయన చెప్పారు.దీంతో పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని. అందులో ఇప్పటికే. రైతులకు రెండు లక్షల రుణమాఫీ. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్. పేదలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యు త్ వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తుందని మదర్ సాబ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు చిలక బత్తిన వీరబాబు. మేళ్లచెరువు నాగేశ్వరరావు. గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు. తుమ్మలపల్లి వెంకటనారాయణ. బొడ్డు నాగేశ్వరరావు. కర్రీ మాలచ్చుమ్మ. రేణుక. నాచేపల్లి సాగునీటి సంఘం మాజీ డైరెక్టర్ గుడవర్తి నాగేశ్వరరావు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. జోగుపర్తి వెంకన్న. ఊటుకూరి ప్రభాకర్. తాటికొండ కృష్ణయ్య. రేషన్ షాప్ డీలర్ పాపినేని రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ పై అసత్య ప్రచారం పై ఖండన - రాష్ట్ర నాయకులు

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) ఏప్రిల్ 01:- బాల్కొండ నియోజక వర్గంలో మానవత్వానికి మారు పేరు ముత్యాల సునీల్ కుమార్ అని తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నేషనల్ ప్రాజెక్ట్ , యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్, దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి .సత్య గౌడ్ సెక్రెటరీ జనరల్ బ్రహ్మారవుతు నర్సింగ్ రావు మంగళ వారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.ఆరంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ ఎందరో మంది నిరుద్యోగులకు ఉ పాధి కలిపించి అనేక మంది కుటుంబాలను ఆదుకొన్నారని అలాంటి నేత ఆరంజ్ ట్రావెల్స్ లొ పనీ చేసె వారిపై దౌర్జన్యం చేసారని, ఇద్దరు ముఖ్య నాయకుల ప్రొచ్చహంతో వారి అనుచరులే సునీల్ కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారే ఈ పని చేస్తున్నారన్న అను మానం ఉందని, అలాగే ముత్యాల సునీల్ ఎదుగు దలపై పై ఓర్వ లేక గిట్టని వారు సునీల్ మాటలని మార్ఫింగ్ చేసి సామజిక మధ్యంలో వైరల్ చేయడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు.

బాల్కొండ లొ జీరో వ్యాపారం

బాల్కొండ లొ ఓ మాజీ ఏం. ఎల్. ఏ పేరు చెప్పుకుని బాల్కొండ మండల కేంద్రం లొ బోదేపల్లె, ముక్కిడిగుట్టల నుంచి మొరం త్రవెస్తూ దర్జాగా మొరాన్ని పట్టపగలే అక్రమ మైనింగ్?(%అశ్రీశ్రీవస్త్రుఝశ్రీ ఎఱఅఱఅస్త్ర%) తో పాటు అక్రమ ఇసుక రవాణ జరుగుతున్నప్పటికీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహ రించడం జరుగుతుంది. పైగా వీరిలో ఏ ఒక్కరికీ కూడా అనుమతులు లేవు.దీంతో మాజీ ఏం. ఎల్. ఏ పై బాల్కొండ ప్రజల్లో వ్యతిరేకత తో పాటు విమర్శలు వస్తున్నాయని ఇలా ఇసుక, మొరం దంధాలు చేస్తున్న విషయం యావత్ ప్రజా



నీకానికి తెలుసు అనీ సత్యా గౌడు,నర్సింగ్ రావు వివరించారు.

కనపడని సి. సి రోడ్లు

రాష్ట్ర బీ.సీ నాయకుడు అని చెప్పుకునే ఓ మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు బాల్కొండ మండల కేంద్ర%శీ% లోని నెహ్రూ నగర్ ఎస్. సి కాలనీ వరకు సి.సి రోడ్ నిర్మాణం కు 24.90 లక్షలతో ఎం.జి ఎన్.ఆర్. ఇ.జి. ఎస్ నిధులతో నిర్మించిన మూడు నెలల్లోనే సి. సి రోడ్డు కనపడ కుండా పోయింది. ఈ రోడ్డు మట్టి రోడ్డుగా మారి పోయింది. ప్రతి వర్షాకాలంలో “మినీ చేపల పెంపక కేంద్రంగా” మారిపోతుంది. వాహన దారులకు పాదాచారులకు వర్షపు నీటి లో నుండి వెళ్లవలసి వస్తుంది, పైగా అనేక మంది ఇదే రో డ్డు పై పడి పోయి కాళ్లు చేతులు విరిగి పోయాయనీ నెహ్రూ నగర్ కాలనీ అభివృద్ధి బాధ్యులు రమేష్ బి. జనార్ధన్ తెలియ జేసారు.ఇదే పరిస్థితి బాల్కొండలో అనేక వీధుల్లో నిర్మించిన సి.సి రోడ్లు గాని సి.సి డ్రైనేజీలు కానీ కనపడకుండా పోయాయని వారు ఏద్దేవా చేశారు.

# అంత్యక్రియల కొరకు ఆర్ధిక సహాయం

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) ఏప్రిల్ 01: నిజామాబాదు జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని పోచమ్మ గల్లికి చెందిన చిక్యాల సన్ని గత కొంత కాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారం మరణించారు.నీరు పేద కుటుంబం అంత్యక్రియలకు ఇబ్బందిగా ఉండడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకరావాడ%శీ%తో ముత్యాల సునీల్ కుమార్ స్పందించి అంత్యక్రియలకు కొరకు 5000 రూపాయల ఆర్ధిక సహాయాన్ని పంపించడం జరిగింది.బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ఆర్ధిక సహాయాన్ని వారికి అందించడం జరిగింది.

కృతజ్ఞతలు

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ బాల్కొండ నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో “ముత్యాల ఫౌండేషన్” సేవా సంస్థ ద్వారా ప్రజలు “కష్టాల్లో” ఉన్నప్పుడు ప్రతి ఇంటికి వెళ్లి ఆర్థికంగా ఆదుకుంటూ నే అనేక కుటుంబాలని పరామర్శిస్తు నిరుపేద లకు పెన్నిధి ముత్యాల సునీల్ కుమార్ అని తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నేషనల్ ప్రాజెక్ట్, యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్,



దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి.సత్య గౌడ్ సెక్రెటరీ జనరల్ బ్రహ్మారవుతు నర్సింగ్ రావు కృతజ్ఞత్సలు తెలియజేశారు.అంతేకాకుండా 2020 ఏర్పడ్డ “కరోనా” కాలంలో ముడు నెలలపాటు నిత్యావసర (ఆహార సరుకులు) నిరు పెదల కుటుంబాలకు పంపిణీ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసారు.బాల్కొండ నియోజక వర్గం లొ అనేక గృహాల్లో జరిగే శుభ: కార్య క్రమాలకు ముత్యాల సునీల్ ముందుగా ఉండి ఆర్థిక సాయం చేస్తున్నారు దీంతో కడిగిన “ముత్యం” లా ప్రజల్లో మంచి పేరు ఉంది. ఇలాంటి నాయకుడి పై గత రెండు రోజులుగా సామజిక మధ్యంలో కొందరు ఆరోపనలు చేయడం వారి విజ్ఞానికి వదిలి వేస్తున్నట్లు సత్యగౌడు నర్సింగ్ రావు పేర్కొన్నారు.

# ఫీర్జాదిగూడ దరణీ కాలనీలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణం...

### టౌన్ ప్లానింగ్ టీపీఎస్ సుకన్య ఆధ్వర్యంలో అనుమతులు లేని నిర్మాణాలు..!!

### అనుమతులు లేని నిర్మాణంలో ఓ రిపోర్టర్ హస్తం...?

### పట్టించుకొని ఫీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్

మేడిపల్లి,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర) : ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ధరణీ కాలనీలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. యథేచ్ఛగా అనుమతిని మించి ఆక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆయా కాలనీల్లో బిల్డింగ్ నిర్మాణానికి ఒకవిధంగా అనుమతులు తీసుకోవటం.. అందుకు విరుద్ధంగా అదనపు అంతస్థుల నిర్మాణాలు చేపట్టడం పరిపాటిగా మారిందనే వాదనలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఎవరైనా పదేపదే ఫిర్యాదులు చేస్తే తప్ప అధికారులు చర్యలు చేపట్టడం లేదని, అదికూడా కంటితుడుపు చర్యగా అక్రమ నిర్మాణంలో కొంత భాగాన్ని విరగ్గొట్టి టౌన్ ప్లానింగ్ సిబ్బంది వెళ్లిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ తర్వాత కొద్ది రోజులు లేదా నెలలకు మళ్లీ యథాస్థానంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండడం గమనార్హం. సెట్ బ్యాక్స్ వదలకుండా భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

టౌన్ ఫ్లానింగ్ టీపీఎస్ సుకన్య ఆధ్వర్యంలో అనుమతులు లేని నిర్మాణాలు..

ఫీర్జాదిగూడ కార్పోరేషన్ పరిధిలో టౌన్ ఫ్లానింగ్ అధికారి సుకన్య ఆధ్వర్యంలో అవ్యూవ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తుందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ఒకప్రక్క రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కట్టడాలను నియంత్రించడానికి చూస్తుంటే కార్పోరేషన్ కు అదాయం తీసుకరావలసిన టౌన్ ఫ్లానింగ్ అధికారులు అక్రమార్కులతో కుమ్మకై ఆదాయాన్ని గండి కొడుతుం దని ప్రజలు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు.

అనుమతులకు విరుద్ధంగా ఉంటే చర్యలు:త్రిలేశ్వర్ రావు,మున్సిపల్ కమిషనర్

అనుమతులకు విరుద్ధంగా ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆ కట్టడం మా దృష్టికి వచ్చింది.వారికి నోటీస్ లు ఇచ్చి చర్యలు తీసుకుంటాం.

